



● సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్
● బ్యాలెట్ బాక్సులను వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

సర్వం సిద్ధం



- నేడు పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- జిల్లావ్యాప్తంగా మొత్తం 46 పోలింగ్ కేంద్రాలు, 16,528 మంది ఓటర్లు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది పోటీ
- ఎన్నికల సామగ్రితో తరలివెళ్లిన సిబ్బంది
- పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు

జిల్లాలో మొత్తం 264 మంది పోలింగ్ సిబ్బంది

పీవోస్	: 39
రిజర్వ్	: 7
మొత్తం	46
ఓపీఎస్	: 129
రిజర్వ్	: 24
మొత్తం	153
మైక్రో అబ్జర్వర్స్	: 22
రిజర్వ్	: 06
మొత్తం	28
జోనల్ అధికారులు	:09
ప్రిసైడింగ్ అధికారులు	:46
అసిస్టెండ్ ప్రిసైడింగ్	:153

ఆదిలాబాద్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యింది. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గ స్థానానికి గురువారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్‌ను నిర్వహిస్తారు. 27న పోలింగ్‌ను పూర్తి చేసి.. మార్చి 3న ఫలితాలను వె ల్లడిస్తారు. బుధవారం జిల్లాకేంద్రంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. సాయంత్రమే ఎన్నికల సామగ్రితో సిబ్బంది ప్రత్యేక వాహనాలలో పో లింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అలాగే బ్యాలెట్ బాక్సులను తరలించేందుకు 6క్లోజ్డ్ బాడీ వాహనాలకు జీపీఎస్ విధానాన్ని ఏర్పాటు చేశారు. గట్టి బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులను తరలించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు, పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

జిల్లాలో 16,528 మంది ఓటర్లు

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లాలో మొత్తం 16,528 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 11,418 ఓటర్లు కాగా.. మహిళ ఓటర్లు 5,110 మంది ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో 14,935 మంది ఓటర్లు ఉండగా.. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో 1,593 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 46 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 7 పోలింగ్ కేంద్రాలను రిజర్వులో ఉంచిన అధికారులు.. 39 కేంద్రాలలో పోలింగ్‌ను నిర్వహించేం దుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలలో నీటి వసతితో పాటు అవసరమైన ఏర్పాట్లను చేశారు.

రెండు స్థానాలకు పోటాపోటీ

పట్టభద్రులు, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం వంద నామినేషన్లు దాఖలు కాగా.. చివరకు పోటీలో 56 మంది అభ్యర్థులు ఉన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం 17 నామినేషన్లు రాగా.. ప్రస్తుతం 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ కనిపిస్తోంది. బీఆర్ఎస్ మద్దతు ఎవరికన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే చివరి సమయంలో బీఆర్ఎస్ ప్రసన్న హరికృష్ణకు మద్దతును ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయమై పార్టీ అధిష్ఠానం ఓ నిర్ణయం కూడా తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. సరికొత్త హామీలతో జర్నలిస్టు పులగం దేవిదాస్ సోషల్ మీడియా ప్రచారంతో దూసుకుపోతున్నారు. మరికొంత మంది స్వతంత్ర అభ్యర్థులు గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపోటములు ఎలా ఉన్నా.. స్వతంత్ర అభ్యర్థులు ఓటు బ్యాంకును చీల్చితే ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపుపై ప్రభావం పడే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు.

నేడు కార్యాలయాలకు సెలవు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ పర్సంటేజీని పెంచేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు గురువారం సెలవు దినంగా ప్రకటించారు. పోలింగ్ నిర్వహించే పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సీసీఐ పత్తి కొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తిరిగి మార్చి 1వ తేదీ నుంచి సీసీఐ కొనుగోళ్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఓటర్ల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేశారు.

ఎన్నికల విధుల్లో పోలీసులు

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల విధుల్లో 400 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. బుధవారం టీటీడీసీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న

(తరువాయి 6వ పేజీలో...)


ఝరిలో పూజలు అందుకుంటున్న రాజరాజేశ్వర స్వామి


ఉత్సవ విగ్రహాలతో పల్లకీలో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్థులు


రామలింగంపేట సమీపంలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శంభో.. శివ శంభో

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ప్రధాన శివాలయాలు

తలమడుగు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా బుధవారం మహా శివరాత్రి సందర్భంగా శంభో శివ శంభో అంటూ స్థానిక శివాలయాలకు వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ప్రధాన ఆలయాల వద్ద దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల మేర క్యూలైన్‌లు కట్టారు. పలుచోట్ల భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీల వారు ముందస్తు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలో గల అతి పురాతన శ్రీరాజరాజేశ్వర శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఉదయం నుంచి భక్తులు ఉపవాసంతో శివలింగాన్ని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం దీక్షాదారులు, శివ భక్తులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో శివపార్వతుల పల్లకీ ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. అదేవిధంగా వేద పండితులతో ఆలయంలో యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా గ్రామస్థుల సహకారంతో గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సహించేందుకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, భజన పోటీలను ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తెలిపారు.

(మరిన్ని వివరాలు 6, 7వ పేజీలలో...)


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం


ఏర్పాట్లను పరిశీలిస్తూ..

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ఈనెల 27న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని బుధవారం ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. స్థానిక టీటీడీసీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదనపు ఎస్పీ సురేంద‌ర్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, జీవన్ రెడ్డి ఉన్నారు.

● సాధారణ ఎన్నికల వలే విధులు, నిబంధనలు

ఆదిలాబాద్ రూరల్: సాధరణ ఎన్నికల వలే విధులు నిబంధనలుంటాయని ఏఎస్పీ సురేందర్‌రావు అన్నారు. కేవలం ఓటర్ల సంఖ్యలో మాత్రమే వ్యత్యాసం ఉంటుందన్నారు. బుధవారం టీటీడీసీలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ రోజు ఉదయం నుంచి పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులను తరలించే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు.



రోడ్డు వార్తల కట్టింగులతో తయారు చేసిన ఫ్లెక్సీ

విద్యావంతులు ఓటింగ్‌లో పాల్గొనేనా?!

భీంపూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): భీంపూర్ మండలంలోని కరంజి(టి), గుబిడి వరకు రోడ్డు సమస్యను ప్రస్తావిస్తూ మండలంలోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోమని తెలిసిందే. కాగా గురువారం భీంపూర్ పోలింగ్ కేంద్రంలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రోడ్డు సాధన కమిటీ విద్యావంతుల ఫోరం పాల్గొంటారా? లేదా? అనేది అంతటా అయోమయంగా ఉంది. ఇప్పటికే గ్రాడ్యుయేట్లు ఫ్లెక్సీలు తయారుచేశారు. ఇది ఇలా ఉంటే పోలీసులు ఈ వ్యవహారంపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఏం జరుగుతుందో వేచి చూడాలి మరీ..!!

ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌కు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం టీటీడీసీలో ఏర్పాటు చేసిన సెంటర్‌ను సందర్శించారు. ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి అందించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులను సరి చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికలకు నియమించిన సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపట్లకు లేకుండా తావులేకుండా చూసుకోవాలన్నారు. పీవో, ఏపీవోలకు ఇప్పటికే రెండు దఫాల శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లాలో 39 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో 16 వేల 528 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. సిబ్బందికి ఆరు రూట్లు, వాహనాలకు కేటాయించమని, వాహనాలకు జీపీఎస్ పెట్టామన్నారు. పోలింగ్ అనంతరం అక్కడి నుంచి నేరుగా కరీంనగర్‌కు బ్యాలెట్ బాక్సులను తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మలవీయ, ఆర్డీవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

● ప్రధాని చేత ప్రశంస పొందడం జిల్లాకు గర్వకారణం

ఆదిలాబాద్ రూరల్: ఏఐ ద్వారా పాటలు బోధిస్తూ ప్రధానమంత్రి చేత ప్రశంస పొందడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటీవల మన్ కీ బాత్‌లో ఇంద్రవెల్లి మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించి ప్రశంసించారు. మారుమూల గ్రామాల్లో ఆదివాసీలకు పాఠాలు బోధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఏఐ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను కైలాష్ కలెక్టర్‌కు వివరించారు. గిరిజన భాష అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకున్న కలెక్టర్ ఆయనను అభినందించారు. అలాగే కైలాష్ తెలుగులో రాసిన పాటను మ్యూజిక్‌ను అందించి రిలీజ్ చేయించారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ఉపాధ్యాయులు అజయ్, రమేష్ బాబు, కైలాష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా


తొడసం కైలాష్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాం

● తలమడుగు తహసీల్దార్ రాజమోహన్

తలమడుగు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ రాజమోహన్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ఆదేశాల ప్రకారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఓటర్లకు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ఏర్పాట్లు పట్టభద్రుల 614 ఉన్నారన్నారు. అలాగే ఉపాధ్యాయ ఓటర్స్ 25 మంది ఉన్నారని వారందరికీ ఓటర్ స్లిప్పులు పంపించడం జరిగిందన్నారు. ఎన్నికలు ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లందరూ సకాలంలో హాజరై తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇందులో ఎన్నికల అధికారులు సిబ్బంది ఆర్ఐ రోహిదాస్ ఉన్నారు.

● ఒకరోజు ముందే ఎన్నికల సిబ్బంది

సిరికొండ: మండలంలో గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికలకు ఒకరోజు ముందే బుధవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది సామగ్రితో పోలింగ్ బూత్‌లకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అంతేకాకుండా సిరికొండ మండలంలో రెండు పోలింగ్ బూత్‌లలో మొత్తం 93 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సీసీ కెమెరాలతో పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గణేష్, రాజేశ్వర్, పోలింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


తలమడుగులో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్


సిరికొండలో ఎన్నికల సామగ్రితో పోలింగ్ బూత్‌కు చేరుకున్న సిబ్బంది


ఉట్నూర్‌లో పోలింగ్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి యువరాజ్ మార్మాట్

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఉట్నూర్ సబ్ కలెక్టర్, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి
- పోలింగ్ కేంద్రాలకు తరలిన అధికారులు
- గాదిగూడలో ఒకే ఒక టీచర్ ఓటరు

ఉట్నూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): శాసనమండలి అభ్యర్థుల విజయం కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ సిబ్బంది ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. గురువారం జరుగనున్న పోలింగ్ ప్రక్రియ కోసం ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండల కేంద్రాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది, అధికారులు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండే ఓటర్లతో మాత్రమే ఓట్లు వేయించాలన్నారు.

● ఉట్నూర్ డివిజన్‌లో 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ఉట్నూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో శాసనమండలి అభ్యర్థుల పోలింగ్ కోసం 9 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో మూడు పోలింగ్ కేంద్రాలు, ఇంద్రవెల్లి నార్నూర్‌గాదిగూడ మండలాల్లో రెండేసి వంతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల సిబ్బందిని కూడా నియమించి ఉట్నూర్ మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పోలింగ్ అధికారులకు సిబ్బందికి బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు అందించి ఆయా పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల ద్వారా పంపించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 154 మంది ఓటర్లు ఉండగా పట్టభద్రుల కోసం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 1215 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయ ఓటర్లు 32మంది, పట్టభద్రులు 342 మంది ఉన్నారు. గాదిగూడలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయుల ఓటర్లలో ఒకే ఒక ఓటరు ఉండగా పట్టభద్రుల ఓటర్లు 52 మంది ఉన్నారు. నార్నూర్ మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 64 మంది టీచర్ ఓటర్లు కాగా 506 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు.

సర్వం శివమయం



శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు



ముథోల్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సూర్యాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రాజరాజేశ్వర్ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం



భోసి కాశీవిశ్వనాథ్‌ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



భైంసాలోని నగరేశ్వర మందిరంలో అభిషేకాలు

● శివనామ స్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు ● భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు ● భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ● వైభవోపేతంగా శివ పార్వతుల కల్యాణం

భైంసా, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఓం నమః శివాయ... హరహర మహాదేవ... శంభోశంకర.. అంటూ శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని శైవక్షేత్రాల్లో బుధవారం ఉత్సవ శోభ నెలకొంది. తెల్లవారు జాము నుంచే భక్తులు శివనామ స్మరణ చేస్తూ తమ తమ ప్రాంతాల్లోని ఆలయాలకు తరలివెళ్లి పరమశివున్ని దర్శించుకున్నారు. భక్తులు చేపట్టిన శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగిపోయాయి. అభిషేక ప్రియుడైన శివునికి భక్తులు పాలు, జలాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలకు తరలి వేళ్లే భక్తులతో రహదారులన్నీ సందడిగా మారాయి. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని భైంసా పట్టణంలోని శివాలయాలు, మహదేవ్ మందిరాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి శివ పార్వతుల సేవలో తరించారు. పలు ప్రాంతాల్లో రాత్రి వేళలో జాగరణను పురస్కరించుకొని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్ , మాజీ ఎమ్మెల్యేలు బోస్లే నారాయణరావ్ పాటిల్, విఠల్‌రెడ్డిలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లోని శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు.

పశుపతినాథ్ శివాలయంలో బారులు దీరిన భక్తులు

ముథోల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఎడ్‌బిడ్, చించాల, తరోడా, రాంటెక్, కారేగాం, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయాన్నే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులను తీర్చుకున్నారు. ముథోల్‌లోని అతి పురాతనమైన పశుపతినాథ్ శివాలయంలో ఉదయం వేద పండితుల ఆధ్వరయంలో పంచగవ్యంతో స్వామివారికి పూజలు లఘురుద్రాభిషేకం, యధాశక్తి బిల్వార్చన తదితర పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పాటిల్ పశుపతినాథ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ముథోల్ పశుపతి నాథ్ శివాలయం జాతర సందర్భంగా గురువారం భక్తుల తాకిడి పెరుగ నుంది. ముథోల్ సీఐ మల్లేష్ నేతృత్వంలో ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల కేంద్రంలోని ముథోల్ పశుపతినాథ్ శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవంలో భాగంగా బుధవారం రాత్రి శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మధ్య శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్థులు ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భోసి కాశీవిశ్వనాథ్ ఆలయంలో..

తానూర్ , ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌తో పాటు మండంలోని ఆయా గ్రామాల్లో బుధవారం శివరాత్రివేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. భోసి కాశీవిశ్వనాథ్ ఆలయం, బోరిగాం మహాదేవుని గుట్ట ఆలయం, బామ్ని, జౌలా(బి), ఎల్వీ, జరీ(బి) ఆలయాల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్యాపూర్ రాజరాజేశ్వర్ ఆలయంలో..

కుంటాల , ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల కేంద్రం కుంటాల ఉమాహేశ్వర ఆలయంతో పాటు ఓల శివాలయం, సూర్యాపూర్ రాజరాజేశ్వర్ ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శివరాత్రి పర్వదినం పురష్కరించుకొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల శివాలయంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావుపాటిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సూర్యాపూర్ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కుస్తి పోటీలకు మహారాష్ట్ర నుండి మల్లయోధులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

కొండాపూర్ గ్రామంలో ..

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలను, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులు శివయ్యను దర్శించుకోవడానికి బారులు తీరారు. నేడు ఆలయంలో అన్నదానం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం వెంకటాద్రిపేట ఓంకారేశ్వరాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరి రావు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి ఓంకారేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ వారిని శాలువాతో సన్మానించారు. కొట్టే శేఖర్, లక్కాకుల నరహరి, తదితరులు వారి వెంట ఉన్నారు.

గోదావరిలో పుణ్యస్నానాలు

కడెం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి బెల్లాల్, పాండ్వాపూర్, లింగాపూర్ గ్రామాల సమీపంలోని గోదావరి వద్ద భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

ఖానాపూర్‌లోని మహా దేవాలయంలో..

ఖానాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఏ నోట విన్న ఓం నమశ్శివాయ అనే మంత్రం మార్మోగింది. మహాశివరాత్రి పర్వదిన వేడుకలను బుధవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉత్తర వాహిని గోదావరి తీరంలో పలువురు భక్తులు తెల్లవారు జామున పుణ్యస్నానాలను ఆచరించారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలోని శివగంగాగౌరీ ఆలయం, మహాదేవ ఆలయం, శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ ఆలయం, తర్లపాడ్ గ్రామంలోని ఓంకారేశ్వ రాలయం, మస్కాపూర్ గ్రామంలోని శివాలయం, గంగాయిపేట గ్రామంలోని శివాలయం, దిలావర్‌పూర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయం, రంగాపేట్ గ్రామంలో రాజరాజేశ్వరస్వామి ఆలయాలకు శివ భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటల నుంచి ఆలయాల్లో ప్రత్యేకపూజా కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. పలుచోట్ల రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ బృందాలు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాయి. జాగరణ నిర్వహించే భక్తుల కోసం ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

సిద్దేశ్వరాలయంలో పూజలు

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని డొంగుర్‌గాం ప్రసిద్ధ సిద్దేశ్వర ఆలయంలో, టెంబుర్ని గ్రామంలోని శ్రీ చక్ర లింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా ఆలయంలో రెండు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు.

సోన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వెంకటాద్రిపేట్‌లోని ఓంకారేశ్వర ఆలయంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సమీప ప్రాంత భక్తులు తరలివచ్చారు.



కుటుంబ సభ్యులకు రూ.50వేల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థినికి రూ.50వేల ఆర్థిక సహాయం

ఉట్నూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): దివంగత ఆదివాసీ ఉద్యమకారుడు ఉయిక సంజీవ్‌కుమార్తె ఉయిక ప్రియాంక చదువుల నిమిత్తం వెడ్మ ఫౌండేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి.. వారికి అండగా నిలవడానికి వెడ్మ ఫౌండేషన్‌ను స్థాపించామన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గోడం గణేష్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్థులు

నేరడిగొండ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన హారకయి, గుడిహత్నూర్ మండలంలోని దామన్ గూడ గ్రామస్థులు బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పలు సమస్యల గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌తో భేటి అయి గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలో గ్రామాలను సందర్శించి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను సన్మానిస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

కామాట్‌వాడలో క్రికెట్ పోటీలు

భీంపూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కామాట్‌వాడలో బుధవారం ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మాజీ జడ్పీటీసీ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తాటిపెల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శరీరం ధృడత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

తలమడుగు, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుయ్యాడి గ్రామంలో మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పేదలకు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని సొంత నిధులతో నిర్మించిన శివాలయంలో ప్రతీయేడు పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందులో బిట్లు గంగన్న, ప్రకాష్‌రెడ్డి, సీతావో శ్రీనివాస్, రిటైర్డ్ వెటర్నరీ అధికారి అయ్యన్న గంగారెడ్డి, కాంగ్రెస్ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, అశోక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి పర్వదినం



సాలెవాడలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు దంపతులు



సోనాల శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు

బోథ్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో శివరాత్రి పండుగ వేడుకలు ప్రజలు జరుపుకున్నారు. సోనాల గ్రామం సమీపంలోని శివాలయం వద్ద భారీ సంఖ్యలో భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. కుచలాపూర్ గ్రామం సమీపంలోని చిన్న వాగు వద్ద సోమన్న తీర్థం జాతర ఘనంగా జరిగింది. ఇక మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కైలాస్ టేకిడి ఆలయం వద్ద జాతర కొనసాగింది. తెలంగాణ మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా భక్తులు శివలింగానికి పూజలు చేశారు. ఆలయం వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇక గ్రామాలలో హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన ఆలయాల్లోని శివలింగాలకు పూజలు చేసిన భక్తులు అనంతరం పప్పు, బెల్లం ప్రసాదంగా పంచిపెట్టారు.

● ప్రజలు పాడిపంటలతో చల్లంగా ఉండాలి

జైనథ్: ఆదిలాబాద్ జిల్లాతో పాటు నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ శివున్ని వేడుకున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన జైనథ్ మండలంలోని ఆడ గ్రామంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి శివపార్వతులను వేడుకున్నారు. అనంతరం శివపార్వతుల పల్లకిలో పాల్గొని డప్పులు భాజాల మధ్య శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆడ గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

● పరమశివుడి దయా, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

ఉట్నూర్: మండలంలోని సాలెవాడ(కె) గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ నియోజిక వర్గ శాసన సభ్యుడు వెడ్మబొజ్జుపటేల్, ఆయన సతీమణి ధృపత, కుమారుడు నీతీష్‌పటేల్‌లు శివాలయంలో శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోలాశంకుడి ప్రేమ, దయ, కరుణ కటాక్షాలు ఎల్లప్పుడు సకల జగతి పై ఉండాలని వేడుకున్నారు.పాడి పంటలు భాగా పండి, ప్రపంచమంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలో మహశివరాత్రి వేడుకలను భక్తులు వైభవంగా జరుపుకున్నారు. బుధవారం మహ శివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే ఆలయాల్లో విశేష పూజలు జరిపించారు. సిరికొండ మండల కేంద్రంలోని శివాలయంతోపాటు సుంకిడి, కొండాపూర్ గ్రామసమీపంలోని పురాతన శివాలయంలో భక్తులు శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా భక్తులు స్వామి వారి పల్లకితో వాడవాడల ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

భీంపూర్: మండలంలోని పిప్పల్‌కోటి శివాలయంతో పాటు గుంజల, గొల్లగడ్, పెన్‌గంగా ఒడ్డుపై వెలసిన గిర్జాయి మాతా ఆలయాల్లో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గిర్జాయి మాతా వద్ద ముందుగా భక్తులు పెన్ గంగాలో పుణ్య స్నానాలు చేసి గంగలో దీపాలు వదిలారు. అనంతరం గంగా నీళ్ళతో విగ్రహాలను శుభ్రపరిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో గిర్జాయి ఆలయ ప్రతినిధులు కుమ్ర అయ్యూ, మడావి వినోద్, సీడం అశోక్, బండు, ఐతెం కాశీరాం, భీమా, తదితరులు ఉన్నారు.

గుడిహత్నూర్: మహా శివరాత్రి పర్వదినాన్ని బుధవారం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ఉన్న ప్రధాన శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న పురాతన శివాలయానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శివున్ని దర్శించుకోవడానికి బారులు తీరారు. ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టి రాత్రి జాగరణ చేశారు.

మావల: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా వేకువ జామున నుంచి భక్తులు ప్రధాన శివాలయాలకు బారులు తీరారు. దీంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అంతేకాకుండా శివ నామస్మరణతో మార్మోగాయి.



సిరికొండలో పల్లకి ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్థులు



గుడిహత్నూర్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఎన్నికల సామగ్రితో పోలింగ్ స్టేషన్లకు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

(5వ పేజీ తరువాయి...)

20 పోలింగ్ లోకేషన్లు 39 పోలింగ్ స్టేషన్‌లో ప్రత్యేకంగా 8 రూట్లలో మొబైల్ రూట్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఫ్లయింగ్ స్క్వాడ్స్ క్యూఆర్టీ స్ట్రైక్లింగ్ ఫోర్స్ ఇద్దరు డీఎస్పీల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైక్లింగ్ ఫోర్స్‌లతో పాటు ప్రత్యేకంగా నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎస్ఎస్ఎస్ యాక్టు (సెక్షన్ 144) అమలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100మీటర్ల నుంచి 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా.. గొడవలు సృష్టించడానికి చూసినా.. వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పోలింగ్ కేంద్రం లోనికి అనుమతి లేదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

రుయ్యాడిలో యువకుడి ఆత్మహత్య

తలమడుగు, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన జూవక పవన్ కుమార్ (27) అనే యువకుడు మద్యానికి బానిసై మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకెళితే.. మండలంలోని రుయాడి గ్రామానికి చెందిన జువ్వక పవన్ కుమార్ వృత్తి ప్రైవేట్ యస్‌బీఐ బ్యాంకు క్రెడిట్ కార్డు జాబ్ వర్కర్ అదిలాబాదులో పని చేస్తున్నాడు. సొంత గ్రామం రుయ్యాడి మృతుడు గత కొంత కాలంగా మద్యం తాగుటకు బానిసై ఈనెల 23న వారి బంధువు ఇంటికి అదిలాబాద్ పట్టణంలోని సుందరయ్య నగర్‌కు నామకరణంకు వెళ్లి వచ్చి మళ్లీ ఇంటి నుంచి వెళ్లి తేది 24న ఉదయం వెళ్లినాడు. తరువాత తన తండ్రి ఫోన్ చేసినా లేపలేదు. తరువాత తేదీ 26న ఉదయం 7.30 గంటలకు మృతుడు తండ్రి నర్సింగ్ తన గ్రామము శివారు సర్వే నెం.29 చేనుకు వెళ్లగా.. మృతుడు చెట్టుకొమ్మకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉన్నాడు. దీంతో మృతడి తండ్రి పిర్యాధు మేరకు ప్రహ్లాద్ హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒకరి అదృశ్యం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఇచ్చోడకు చెందిన అన్నెల లక్ష్మణ్(50) అనారోగ్యంతో ఈనెల 21న జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో తన భార్యను నెట్టివేసి ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు కూడా తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ మదన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఘనపూర్ చెక్‌పోస్టు వద్ద మద్యం పట్టివేత

బోథ్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలం ఘనపూర్ చెక్ పోస్టు వద్ద 14,400 రూపాయల విలువ గల మహారాష్ట్ర మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జూబేల్కర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం రాత్రి మహారాష్ట్ర నుండి ద్విచక్ర వాహనం పైన మద్యం తీసుకు వస్తున్నట్లు సమాచారం. రావడంతో తనిఖీలు నిర్వహించగా ఇరువురు వ్యక్తులు మద్యంతో పట్టుబడడం జరిగిందన్నారు. మహారాష్ట్రకు చెందిన లిక్కర్ నిబంధన విరుద్ధంగా తీసుకువస్తున్నా పట్టుకోవడం జరిగింది అని ఆయన వివరించారు.



ఆలయానికి బారులు తీరిన భక్తులు



జైనథ్ శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయలశంకర్ కుటుంబ సభ్యులు



ఉట్నూర్ శివాలయంలో పూజలు చేసేందుకు వచ్చిన ఐఏఎస్ అధికారులు



కదిలిలో పూజలు చేస్తున్న ఎస్పీ డా. జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా



సాలెవాడలో శివుని విగ్రహం ఆవిష్కరించిన దృశ్యం



హరహర మహాదేవ

● ఉమ్మడి జిల్లాలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు ● ముక్కంటి నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు
● ఉపవాస దీక్షలతో తరలివచ్చిన భక్త జనం ● శివుడు, శివలింగాలకు ప్రత్యేక పూజలు



బూరుగుపల్లిలో పూజలు చేస్తున్న ఎంపీ గెడం నగేష్

ఆదిలాబాద్‌అర్బన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓం నమ శివాయ.. హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ భక్తులు శివతన్మయత్వంలో మునిగి పోయారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని బుధవారం జిల్లా వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు జరుపుకున్నారు. రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణతో ఆ పరమశివుని ధ్యానంలో గడిపారు. జిల్లా కేంద్రం లోని గంగపుత్ర శివాలయం, శ్రీరాంకాలనీ శివాలయం, రాం నగర్‌లోని మల్లికార్జున ఆలయం, సంజయ్‌నగర్‌లోని శివ లింగే శ్వర ఆలయంతో పాటు జిల్లాలోని కుంటాల, పెండల్‌వాడ, జైనథ్ మండలంలోని కంత కోటిలింగాలు, ఇచ్చోడ మండలం లోని రాజరాజేశ్వర ఆలయం, తలమడుగు మండలంలోని ఝరి, ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా వంటి పుణ్య క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం కోసం భక్తులు బారులు తీరగా ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం అర్ధరాత్రి లింగోద్భవ నేత్ర పర్వంగా సాగాయి. కాగా జైనథ్ మండలం ఆడలో గల శివాలయాన్ని ఎమ్మెల్యే పాయలశంకర్ కుటుంబ సభ్యు లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆయా శివాలయాల్లో భక్తుల శివనామస్మ రణ తో సందడిగా మారాయి. మావల పరి ధిలోని శివాలయాలు సైతం భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఉదయం నుంచి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తూ అల్పాహారంతోనే శంభో శంకర హర హర మహాదేవా అంటూ భక్తిని చాటు కున్నారు. ఉపవాస దీక్షలతో ఆలయాలకు బారులు తీరిన భక్తులు పెద్ద ఎత్తున శివ లింగాలకు పాలాభిషేకం చేసి శివపార్వతులకు పూజలతో కానుకలను సమర్పించుకున్నారు. శివఘాట్‌లోని కోటి లింగాలను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోగా బోరజ్‌లోని శివాలయానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చి శివలింగాన్ని దర్శించుకున్నారు. కాగా జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయంలో పలువురు భక్తులు సందర్శించి పూజలు చేశారు.



ఆలయంలో పూజలు చేస్తున్న యువతులు



ఆలయంలో క్యూలో నిలబడ్డ యువతులు





బోరజ్ శివలింగం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ప్రముఖుల ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని గంగపుత్ర శివాలయంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి దర్శించు కుని స్వామి వారికి అభిషేకం చేశారు. అదే విధంగా తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి కు టుంబ సమేతంగా మావలలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా జైనథ్, బేల మండలాల్లోని పలు ప్రసిద్ధి చెందిన ఆలయాలను పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి పరమేశ్వరుల కరుణ కటాక్షాలు ప్రజల పై ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు.

సాలెవాడ (కె) ఆలయానికి పోటెత్తిన భక్తులు

● ఉట్నూర్‌లో ఐఏఎస్ అధికారుల పూజలు

ఉట్నూర్: మండలంలోని సాలెవాడ(కె) శివాలయంలో పూజలు చేయడానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శివాలయానికి చేరుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివాలయంలో పూజలు నిర్వహించడానికి భక్తులు అరకిలో మీటర్ మేర క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఆలయం సమీపంలో ఉన్న భారీ మర్రివృక్షం చెట్టు నీడ కింద నుంచి భక్తులు ఆలయం ప్రవేశ ద్వారం వరకు దైవ దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్నారు. క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించిన భక్తులు ఆలయం సమీపంలోని పర్వత ప్రాంతం పై ఏర్పాటు చేసిన భారీ శివుని విగ్రహాన్ని దర్శనం చేసుకోవడానికి కొండపైకి మండుతున్న ఎండల్లో మెట్లు ఎక్కి దర్శనం చేసుకున్నారు. శివరాత్రి మహాపర్వదినంకు వారం రోజుల ముందుగా 21.10 ఫీట్ల ఎత్తు ఉన్న శివుని విగ్రహాన్ని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి మహారాజ్‌లు,రిత్విక్‌ల ఆధ్వర్యంలో హోమం నిర్వహించి భారీ శివ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గత యేడాది కాలంగా శివాలయం సమీపంలోని పర్వత ప్రాంతం పై సాలెవాడకు చెందిన వ్యాపారి అలావత్ నర్సోడు నాయక్ కుమారుడు అలావత్ సురేష్‌సింగ్ లక్షలాది రూపాయలు కేటాయించి పర్వత ప్రాంతంపై 21.10 ఫీట్ల ఎత్తు గల శివుడి భారీ విగ్రహం ఏర్పాటుకు ఏర్పాట్లు చే యించారు. వరంగల్ జిల్లాలోని హుజురాబాద్ ప్రాంతంలో ఏకశిల రాయితో 21 ఫీట్ల ఎత్తుగల భారీ శివుని విగ్రహాన్ని తయారు చేయించి తీసుకువచ్చి గత గు రువారం గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో భజ భజంత్రిలతో మహిళలు కలశాలు తల పైన పెట్టుకుని శివుని విగ్రహా నికి గ్రామ పొలిమెరలోకి ఎదురుగా వచ్చి పూజలు చేసి ఎదుర్కొన్నారు. 48 గంటలు కష్టపడి భక్తులు పర్వత ప్రాంతం పైకి ఏర్పాటు చేసిన శివుని విగ్రహం వద్ద ధ్వజ స్థంబంకూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ప్రేమ్‌సింగ్ మహారాజ్, సురేష్‌మహారాజ్, రామ్‌సింగ్ మహారాజ్, వామన్ మహారాజ్, నారాయణ మహారాజ్, బామన్ మహారాజ్‌లతో పాటు విగ్రహ దాత అలావత్ నర్సోడ్, అలవాత్ సురేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సల్గారే రవీందర్‌లు పాల్గొన్నారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ శివాలయంలో పూజలు నిర్వహించారు. బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్‌రితేష్ ఆధ్వర్యంలో ఆయన అను చరులతో కలిసి పర్వతంపై ఏర్పాటు చేసిన భారీ శివుని విగ్రహాన్ని దర్శించుకున్నారు. సాలెవాడ వద్ద ఎలాంటి ఇబ్బందులు భక్తులకు జరగకుండా ఉండడానికి ఉట్నూర్ ఎస్సై మనోహర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉట్నూర్ శివాలయంలో పీవో దంపతుల పూజలు..

ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత ఉట్నూర్ సమీపంలో ఉన్న పురాతన శివాలయంలో ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, ఆమె భర్త ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్‌తివారిలు కలిసి శివునికి అభిషేకం పూజలు నిర్వహించారు. ఉట్నూర్‌లోని శివాలయంలో పూజారి సంతోష్ దూబే ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలకు భక్తులు తరలివచ్చి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

జైనథ్: జైనథ్ ఉమ్మడి మండలంలోని కోటిలింగాలు, పెండల్‌వాడ, కోరట, దీపాయి గూడగిమ్మా తదితర గ్రామాలతో పాటు బోరజ్ శివాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు ఆయా గ్రామాల ప్రజలు ఉపవాస దీక్షలతో శివపార్వతులతో పాటు నంది, లింగానికి పూలు పత్రి సమర్పించి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. దీంతో పాటు బుధవారం రాత్రి 12గంటల ప్రాంతంలో శివపార్వతులను ప్రత్యేక డప్పులు భజాలతో పాటు శివపార్వతులు ఉత్సవ విగ్రహాలను ఊరేగించి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. భక్తిగీతాలు భజనల మధ్య రాత్రంతా జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన బాధి నందీశ్వరుడి శివాలయం

జైనథ్: బేల మండలంలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన బాధి గ్రామ శివారులో గల నందీశ్వరుడి మహాశివాలయంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల భక్తులు మహిళలు గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి నందీశ్వరుడికి శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముక్కంటి పూజలో పులకించిన భక్తజనం

నేరడిగొండ : పరమేశ్వరా పాహిమాం అంటూ భక్తులు ఆ భోళాశంకరునికి ప్రణమిల్లారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆ శైవ క్షేత్రాలు బుధవారం శివ నామస్మరణతో మార్మోగాయి. ముక్కంటిని దర్శించుకునేందుకు భక్తులు వేకువ జాము నుంచే బారులు తీరారు. అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ రుద్రాభిషేకం, బిల్వార్చన, మహాపూజ వంటి కార్యక్రమాల్లో భాగ స్వాములయ్యారు. పలు ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణం, లింగో ధ్భానం వం టి వేడుకలను భక్తి శ్రద్ధల నడుమ చేపట్టారు. మం డల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, కుంటాల జలపాతం వద్ద సోమన్న ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. కుంటాల జల పాతం వద్ద అటవీ శాఖా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కుంటాల జలపాతం వద్ద గుహలో దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

● కుంటాల జలపాతం వద్ద వైద్య శిబిరం

మండలంలోని కుంటాల జలపాతంలో వెలసిన సోమేశ్వరుడి ఆలయాన్ని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్త్ సూపర్ వైజర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు వైద్య సేవలు అందజేశారు.

ఏక్‌నాథ్ ఆలయంలో భక్తుల రద్దీ

దిలావర్‌పూర్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని పురాతన ఏక్‌నాథ్ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిలావర్‌పూర్ శివారు దట్టమైన అడవుల్లో కొలువైన రాజరాజేశ్వర ఆలయానికి భక్తులు తరలివచ్చారు. రాజన్న లొద్ది శివాలయంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో కొలువైన రాజరాజేశ్వర స్వామికి అభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కాల్వలో...

మహా శివరాత్రిని పురస్కరించుకొని కాల్వలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి కోనేరులో పవిత్ర స్నానాలు చేసిన భక్తులు నరసింహ స్వామి దర్శనం కోసం బారులు తీరారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నిర్మల్ అర్బన్: పట్టణంలోని గండి రామన్న ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో శివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు, కాంట్రాక్టర్ లక్కడి జగన్మోహన్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు లక్కడి జైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల వ్యాప్తంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలాయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సిరిచెల్మ మల్లన్నకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది భక్తులు మల్లన్న దర్శనానికి పోటెత్తారు. ఆలయ ప్రాంగణం నుంచి చెరువు గట్టు, సిరిచెల్మ ప్రధాన రహదారికి భక్తులు దర్శనానికి బారులు తీరారు.



సిరిచెల్మ మల్లికార్జున ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

లక్ష్మణచాంద: మల్లాపూర్‌లో నిర్మించిన నూతన శివాలయంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. మునిపెల్లి గోదావరి రేవులోని సహజ శివలింగాన్ని భక్తులు దర్శించుకున్నారు. అయా గ్రామాల్లో గల ఆలయాల్లోను దర్శన కార్యక్రమం కొన సాగినప్పటికీ బాబాపూర్‌లోని పురాతన శివాలయం వద్ద భక్తుల సంఖ్య అత్యధిక సంఖ్యలో చేరుకుంది. మునుపెన్నడూ లేని విధంగా భక్తులు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం ముందు లాగెలను కట్టి వేయటం, తులాభారం వేయటం లాంటి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు కేశ ఖండన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఆలయం ముందు గల నందీశ్వరుడు, మహా శివుడి విగ్రహం భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఇక్కడ ప్రత్యేక పూజలు చేయటంతో పాటు సెల్ఫీలు, ఫోటోలు దిగి తమ భక్తిని చాటుకున్నారు.

బూరుగుపల్లికి పోటెత్తిన భక్తులు

మామడ: భక్తి శ్రద్ధలతో మామడ మండలంలోని పలు గ్రామాల్లో శివనామ స్మరణతో ఆలయాలు కిటకిటలాడాయి. మండలంలోని పురాతనమైన దేవస్థానం అయినటువంటి బూరుగుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో మంగళ వారం తెల్లవారు జాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

బూరుగుపల్లిలో పూజలు చేసిన ఎంపీ గెడం నగేష్

మామడ మండలంలోని బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు

మట్టితో శివుడి ప్రతిమ

నిర్మల్ రూరల్: మట్టితో శివుడి ప్రతిమను తయారు చేసి తన భక్తిని చాటు కున్నాడు. మండలంలోని అనంతపేట గ్రామానికి చెందిన పర్యావరణ కళాకారుడు పోలీస్ భీమేష్ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మట్టితో 16 ఇంచుల శివుడి ప్రతిమ తయారు చేశాడు. అనంతరం ఆ ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కలెక్టర్ దంపతులను సత్కరిస్తున్న దేవస్థానం ప్రధాన పూజారి



గండి రామన్న ఆలయంలో పూజలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి

భక్త జనం 'కదిలె'!

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కదిలి అడవుల్లో కొలువు దీరిన మాతాన్నపూర్ణే పాపహరేశ్వర స్వామి సన్నిధికి బుధవారం భక్తులు పోటెత్తారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి దర్శనం భాగ్యం కోసం తెల్లవారు జాము నుంచే భక్తుల రాక మొద లైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పండ్లు, పూలు, మేరేడు దళాలు సమర్పించారు. అభిషేక పూజలు చేశారు. కొందరు భక్తులు స్వామివారికి కోడె దూడలను ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వేలాదిగా వచ్చిన భక్తులతో పాపన్న లొద్ది జనసంద్రంగా మారింది. పాప హరేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులకు క్యూ లైన్‌లో మూడు గంటల సమయం పట్టింది. క్యూలో ఉన్న భక్తులకు దాతలు తాగు నీరు, మజ్జిగ, అరటి పండ్లను పంపిణీ చేశారు. శివ నామస్మరణతో కదిలి అడవులు మార్మోగాయి. సుమారు 35 వేల నుంచి 45 వేల వరకు భక్తులు వచ్చినట్లు అంచనా వేశారు. కదిలి, మాడెగాం, కుస్లీ గ్రామాలకు చెందిన పాప హరేశ్వర స్వామి సేవాదళ్ వాలంటీర్లు సేవలందించారు. నిర్మల్ రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో దిలావర్‌పూర్ ఎస్సై సందీప్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిర్మల్ నుంచి ఆర్టీసీ వారు కదిలి, కాల్వ దేవస్థానాలకు ప్రత్యేక బస్సులు నడిపారు.



కదిలిలో పాప హరేశ్వర స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

కదిలి పాపహరేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శ్రీ కదిలి పాప హరేశ్వర స్వామిని, అన్నపూర్ణేశ్వరి దేవిని దర్శించుకుని పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూర్ణేశ్వరి దేవికి కలెక్టర్ అభిలాష అభినవ్ చీర, ఓడి బియ్యం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ డా. షర్మిల, ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేందర్ రెడ్డి, అటవీ శాఖ బాసర జోన్ సీసీఎఫ్ శ్రవణన్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

దాతల సహకారంతో భక్తులకు సౌకర్యం

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు దాతలు ముందుకు వచ్చి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. కొంతమంది దాతలు తాగునీటి సౌకర్యం కల్పించగా ఇంకొందరు క్యూలో ఉన్న భక్తులకు అరటి పండ్లు, మజ్జిగ అందజేశారు. పెరల్స్ సంస్థ ప్రతినిధి యతిరాజ్ భక్తుల కోసం రంజన్‌లలో చల్లని నీటిని, అరటి పండ్లను పంపిణీ చేయగా, దిలావర్‌పూర్‌కు చెందిన విశ్రాంత ఆర్టీసీ ఆర్ఎం రాయరం గంగాధర్ మినరల్ వాటర్‌ను పంపిణీ చేఆరు. నిర్మల్ పట్టణానికి చెందిన పోలిశెట్టి కిషన్ భక్తులందరికి మంచినీరు, టీ ఉచితంగా పంపిణీ చేశారు. ప్యారమూర్ గ్రామానికి చెందిన కొందరు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.



కదిలిలో మంచినీరు, టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్



బోరజ్‌లో నందీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆంధ్రజ్యోతి


andhrajyothy.com

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.6 • కనిష్ఠం 18.4

నిర్మల్ జిల్లా వార్తలు

8

గురువారం 27 ఫిబ్రవరి 2025



శివకోటి మందిరంలో ఎంపీ పూజలు



నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో శివరాత్రి పర్వదినం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులు వేకువజామునే బారులుదీరి శివుడికి ప్రత్యేకపూజలు చేశారు. పవిత్ర గోదావరి నది సోన్‌లో పుణ్య స్నానాలు ఆచరించారు. ఎంపీ నగేష్ స్థానిక బుధవార్‌పేట్ శివకోటి మందిరంలో శివలింగాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. మామడ మండలం బూరుగుపల్లి, ధని రాజరాజేశ్వరాలయం, ఆలూర్, యాకర్‌పెల్లి శివాలయంలో ఎంపీ పూజలు చేశారు. పూదరి రంజిత్, వడ్డీ రాజేందర్ రెడ్డి, ఒడిసెల అర్జున్, తదితర నాయకులు పూజలో పాల్గొన్నారు.

నేడే పోలింగ్



- సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం
- జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఓటు హక్కును వినియోగించుకున్న 17,141 గ్రాడ్యుయేట్‌లు, 1966 టీచర్లు
- జిల్లాలో 13 సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నిర్మల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. గురువారం జరగనున్న ఈ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి బుధవారం స్థానిక ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పంపిణీ చేశారు. సాయంత్రం వరకు సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్‌స్టేషన్‌లకు చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 46 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇందులో నుంచి నిర్మల్ ఆర్డీఓ పరిధిలో 31, భైంసా ఆర్డీఓ పరిధిలో 15 పోలింగ్ కేంద్రాలున్నాయి. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ పోలింగ్‌స్టేషన్‌లో జీపీఎస్ సిస్టంతో వెబ్‌కాస్టింగ్‌ను కొనసాగించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగుస్తుంది. దీనికి అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ అభిలాష అభినవ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గత 20 రోజు ల నుంచి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం హోరెత్తిన సంగతి తెలిసిందే. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించి సాధారణ ఎన్నికల పర్వాన్ని మరిపించారు. బీజేపీ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులను బరిలోకి దింపగా, కాంగ్రెస్ పార్టీ కేవలం గ్రాడ్యుయేట్ అభ్యర్థిని మాత్రమే రంగంలోకి దించింది. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికకు పూర్తిగా దూరంగా ఉంది. అయితే టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆయా టీచర్ యూనియన్‌ల నుంచి పలువురు పోటీ చేస్తున్నారు. పీఆర్‌టీయూ నుంచి వంగ మహేందర్‌రెడ్డి, ఎస్టీయూ నుంచి కూర రఘోత్తంరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుంచి వై.సాయన్నలతో పాటు మరికొన్ని యూనియన్‌ల నుంచి అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వివిధ యూ నియన్‌లు తమ ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగించాయి. ఈ సారి సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం జరిగింది.



పోలింగ్ సిబ్బందితో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్

గ్రాడ్యుయేట్, టీచర్ నియోజకవర్గాలకు వేరు వేరు పీఎస్‌లు

కాగా గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన వేరు వేరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్లు 17,141 మంది కాగా ఇందులో నుంచి 11,497 మంది పురుషులు, 5644 మంది మహిళ ఓటర్లున్నారు. అలాగే టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 1966 మంది కాగా ఇందులో నుంచి 1282 మంది పురుషులు, 684 మంది మహిళలు ఉన్నారు. కాగా టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పోలింగ్ శాతాన్ని పెంచేందు కోసం అన్ని రకాల ప్రయత్నాలు సాగిస్తున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటీ

కాగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం పోటాపోటీగా మారింది. బీజేపీ ఇటు గ్రాడ్యుయేట్ అటు టీచర్ ఎమ్మెల్సీ పదవుల కోసం తమ అభ్యర్థులను బరిలోకి దించడమే కాకుండా ఈ రెండు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపట్టింది. దీంతో ఈ ఎన్నిక రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం టీచర్ ఎమ్మెల్సీకి దూరంగా ఉండి కేవలం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవికి మాత్రమే అభ్యర్థిని రంగంలోకి దింపింది. బీజేపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్యలను బరిలోకి దింపగా, కాంగ్రెస్ పార్టీ కేవలం గ్రాడ్యుయేట్ అభ్యర్థిని మాత్రమే రంగంలోకి దించింది. ఆ పార్టీ తరఫున నరేంధర్ రెడ్డి పోటీలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికకు పూర్తిగా దూరంగా ఉంది. అయితే టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆయా టీచర్ యూనియన్‌ల నుంచి పలువురు పోటీ చేస్తున్నారు. పీఆర్‌టీయూ నుంచి వంగ మహేందర్‌రెడ్డి, ఎస్టీయూ నుంచి కూర రఘోత్తంరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుంచి వై. సాయన్నలతో పాటు మరికొన్ని యూనియన్‌ల నుంచి అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

భారీ బందోబస్తు..

కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి భారీ బందోబస్తు చేపడుతున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 13 సమస్యాత్మక ప్రాంతాలున్నట్లు గుర్తించారు. ఈ సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జీపీఎస్ విధానంతో వెబ్ కాస్టింగ్‌ను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎన్నికల భద్రత, ఏర్పాట్లకు సంబంధించి ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. మొత్తం 224 మంది పోలీస్ అధికారులను బందోబస్తు కోసం నియమించామని ఎస్పీ తెలిపారు. కాగా ఎన్నికల నియామవళిని ఉల్లంగించినట్లయితే 100కు డయల్ చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే పోలీస్ నిఘాను కూడా పెంచామన్నారు. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అటు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకీ షర్మిలలు ఏర్పాట్లలో తలమునకలయ్యారు.


నిర్మల్ ఆర్డీఓ ద్వారా వివరాలు సేకరిస్తున్న జిల్లా కలెక్టర్

బావిలో దూకి ఆత్మహత్య


మృతుడి వివరాలు నమోదు చేసుకుంటున్న పోలీసులు

కడెం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పాత మద్దిపడగ గ్రామానికి చెందిన బాతెం నర్సయ్య(67) అనే వ్యక్తి మద్యానికి బానిసై డబ్బులకు భార్యను వేధించేవాడు. అదేవిధంగా మృతుడి భార్య బాతెం రాజు బుధవారం వెలుముల నర్సయ్య పంట పొలానికి కూలీ పనికి వెళ్లగా అక్కడికి బాతెం నర్సయ్య వచ్చి మద్యంకు డబ్బులు ఇవ్వాలని అడగగా లేవని తెలుపగా క్షణికావేశంతో దగ్గరలో గల బుగ్గారపు నాగలత వ్యవసాయ బావిలో దేకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య బాతెం రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత


తిమ్మాపూర్(జి) గ్రామంలో పోలీసులు పట్టుకున్న అక్రమ మద్యం

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోత) : మండలంలోని తిమ్మాపూర్(జి) గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 97 వేల విలువైన మద్యం మంగళవారం రాత్రి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నట్లు ఎస్సై సాయికిరణ్ తెలిపారు. గోస్కుల పోశెట్టి అనే వ్యక్తి అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని, తన ఇంట్లో నిల్వ చేసినట్లు చెప్పారు. నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, గ్రామీణ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో దాడి చేసినట్లు తెలిపారు.

ముథోల్‌లో చైన్ స్నాచింగ్

ముథోల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని ముథోల్ - తానూర్ బైపాస్ రోడ్డు కాలువ గల్లిలో బుధవారం ఉదయం చైన్ స్నాచర్లు ఇద్దరు వ్యక్తులు ఓ మహిళ నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... ముథోల్‌లోని కాలువ గల్లికి చెందిన సుప్రియ అనే మహిళ తన ఇంటి ముందు బీడీలు చుట్టుతూ కూర్చుంది. అయితే ఇద్దరు చైన్‌స్నాచర్లు బైక్ మీద వచ్చి మెడలో నుంచి సుమారు మూడు తులాల బంగారు గొలుసును అపహరించి పారిపోయారు. ఈ విషయం వెంటనే బాధిత మహిళ కేకలు వేసినప్పటికీ దుండగులు బైక్‌పై పరారయ్యారు. దీంతో బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ముథోల్ సీఐ మల్లేష్, ముథోల్, బాసర ఎస్సైలు సంజీవ్, గణేష్‌లు పరిశీలించి వివరాలు సేకరించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశాం

163 బీఎన్ఎస్ఎస్ చట్టం అమలు : ఎస్పీ జానకీ షర్మిల


మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల


హాజరైన పోలీసు అధికారులు

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గురువారం నిర్వహించనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్టు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ చట్టం (144) అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా జరిగేలా పోలింగ్ కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష నిర్వహణకు 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కేందారల వద్ద 224 మంది అధికారులను నియమించామన్నారు. 200ల మీటర్ల పరిధిలో 163 చట్టం అమలులో ఉంటుందని తెలిపారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలుంటాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్టు గమనించిన వారు 100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచిం చారు. ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు నవీన్ కుమార్, సైదారావు, ప్రేమ్ కుమార్, నైలు, గోపినాథ్, ప్రవీణ్ కుమార్, మల్లేష్, కృష్ణ, ఆర్‌ఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ బందోబస్తు

• భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్


బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

భైంసా, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గాను డివిజన్ పరిధిలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ వెల్లడించారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు గాను డివిజన్‌ను మూడు రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేసామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లుగా పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో ఏడు పోలింగ్ కేంద్రాల వద్ద 50 మందికి పైగా పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అంతేకాకుండా ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఆయా పోలీసు స్టేషన్ల ఎస్ఐలతో పాటు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు సైతం బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో పూర్తి చేసేందుకు గాను అన్ని వర్గాలు, రాజకీయ,ఉపాధ్యాయ వర్గాలు, పట్టభద్రులు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ

ముథోల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోత) : మండల కేంద్రమైన ముథోల్‌లో సంబంధిత అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రాడ్యుయేట్ - ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 494 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 118 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పోలింగ్ ఆఫీసర్‌తో పాటు ఐదుగురు సహాయ పోలింగ్ ఆఫీసర్లు సైతం విధులు నిర్వహించనున్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాన్ని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ సందర్శించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.


ముథోల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

గర్భిణులకు రక్తదానం



నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులకు ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా బుధవారం ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సంఘం సభ్యులు స్పందించి రక్తదానం చేశారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ముసబ్బిక్ చేతుతో రక్తదానం చేయించారు. తమ సంస్థ ద్వారా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్నామని అధ్యక్షుడు షేక్ ముజాహిద్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుంటామని తెలిపారు. మౌలా, సాహెబ్, ఫజిహాష్మి సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో అస్వస్థతకు గురైన ఇద్దరు భక్తులు

• ఒకరి పరిస్థితి విషమం

వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి జాతరను సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన ఇద్దరు భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ఖానాపూర్‌కు చెందిన గంగరాజం, నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన స్వామి అనే ఇద్దరు వ్యక్తులు రాజన్న దర్శనానికి వచ్చి క్యూలైన్‌లో అస్వస్థకు గురైనట్లు తెలిసింది. అయితే వెంటనే గమనించిన రెస్క్యూటీం సభ్యులు స్థానిక ఆసుపత్రికి తరలించగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

ముగిసిన రేణుక ఎల్లమ్మ బోనాలు


బోనాలు, మంగళహారతులతో మహిళలు

నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలోని అక్కాపూర్ రేణుక ఎల్లమ్మ బోనాలు ముగిశాయి. నిర్మల్ గీతా పారిశ్రామిక సహకార సంఘం నుంచి గౌడ కులస్తులు, మహిళలు మంగళహారతులతో రేణుక అమ్మవారు కొలువు తీరిన అక్కాపూర్ గ్రామం వరకు వెళ్లారు. గౌడశెట్టి నర్సయ్య బృందం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నృత్య, పోతరాజు విన్యాసాలు, బైండ్లవారి మేక గావుతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వందలాది మంది మహిళలు మంగళహారతులతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా నలుమూలల నుంచి గౌడ కులస్తులు పెద్ద ఎత్తున ఈ బోనాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ గౌడ్, లింగాగౌడ్, దేవేందర్‌గౌడ్, రాజాగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, కృష్ణ మోహన్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మురళిగౌడ్, గణేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, సాయిబాబాగౌడ్, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా
విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలి

భైంసా, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు కోసం.. ఆహార, పండ్ల విక్రయ కేంద్రాలను ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసుకోవాలని భైంసా టౌన్ సీఐ గోపీనాథ్ సూచించారు. బుధవారం పట్టణ పరిధిలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ రోడ్డు మార్గం, పోలీసుస్టేషన్ ముందరి నుంచి కిసాన్‌గల్లికి వెళ్లే మార్గాల్లో ఆహార, ఫలహార, పండ్ల విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం గాను మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అనీస్‌తో కలిసి స్థలాలను పరిశీలించారు. ఎంఐఎం పట్టణ కమిటీ అధ్యక్షులు ఫయజుల్లాఖాన్, మాజీ కౌన్సిలర్ అమీర్ అహ్మద్, ఎంఐఎం ప్రతినిధులు అయూబ్ అహ్మద్, మాజిద్‌లు రంజాన్ మాసంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే విక్రయ కేంద్రాల వివరాలను టౌన్ సీఐ గోపీనాథ్‌కు వివరించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ గోపీనాథ్ మాట్లాడుతూ వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు పాటిస్తూ సహకరించాలని పేర్కొన్నారు.